క్లుప్తంగా

మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి తుమ్మలను సన్మానిస్తున్న నాగన్నగౌడ్, సుబ్బారావు, డీవీ తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పీసీసీ కార్యదర్శి ఈడ్పుగంటి సుబ్బారావు, ఎన్‌డీసీఎంసీ డైరెక్టర్, పీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు(డీవీ) శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట పలువురు ఆ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు శుభాకాంక్షలు

నడిగూడెం : మునగాల మండలం బరాఖత్ గూడెంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మండల పరిధిలోని ఎకలాస్‌ఖాన్‌పేటకు చెందిన ఉప సర్పంచ్ దేవబత్తిని రమేష్ ప్రసాద్ శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

9న వాహనాలకు వేలం పాట

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన వివిధ రకాల 40 వాహనాలను ఈనెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి అనిత ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాల వేలంలో పాల్గొనేవారు అదేరోజు ఉదయం 9 నుంచి స్టేషన్‌లో ముందస్తుగా ధరావత్ రుసుము చెల్లించాలని కోరారు.

శాస్త్రోక్తంగా మంజలి ఉత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో మంజలి ఉత్సవాన్ని శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, పగలపత్తు, అష్టోత్తర శతమావళి గోత్రనామార్చన, ఆరగింపు, మంగళాశాసనం, పాశుర ఉచ్చరణ, తీర్థప్రసాదగోష్ఠి తదితర పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు సురభి కుషల్, సైదులు, కనకయ్య, ఆలయ సిబ్బంది కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష కుంకుమార్చన



కుంకుమ ఊరేగింపులో పాల్గొన్న పూజారులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం లక్ష కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలార్చన అనంతరం లక్ష కుంకుమను మేళతాళాలతో పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం శ్రీవిష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు పఠించారు. మహిళలు తిరుప్పావై పాశురాలను శ్రావ్యంగా గానం చేశారు. దేవతామూర్తులను మహామండపంలో భద్ర పీఠంపై అధిష్ఠింపజేసి పూజలు జరిపారు. ఆలయ పూజారులు, అధికారులు, భాగవత భక్త మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించడం హర్షణీయం

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం హర్షణీయమని ఉద్యమకారుల సంఘం నియోజకవర్గ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, యడ్ల విజయ్ అన్నారు. శనివారం వారు పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీమేరకు వారిపై ఉన్న కేసులను ఎత్తివేయడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక అవకాశాలు కల్పించడం సంతోషకరమని తెలిపారు.

ఆన్‌లైన్ నమోదు పకడ్బందీగా నిర్వహించాలి

● ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

నేరేడుచర్ల : అర్హుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల డేటా ఎంట్రీ సెంటర్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలి

మోతె : ఆరు గ్యారంటీలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని మోతె మండల ప్రత్యేక అధికారులు మాధవరెడ్డి, తిర్పతయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో జరిగిన ప్రజాపాలన ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్, డీటీ సూరయ్య, ఎంఈఓ గోపాల్‌రావు, ఏఈలు శాంత, మణికంఠ, సిరికొండ సర్పంచ్ నూకల సావిత్రమ్మ, ఉపసర్పంచ్ బొర్ర మధు, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన

గరిడేపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తుందని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కలమలచెరువు, సీత్లాతండా, వెలిదండ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారీగా ఆన్‌లైన్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ వనజ, సర్పంచ్‌లు విజయసీతారాంరెడ్డి, ఆదూరి పద్మ, విజయ, సారెడ్డి వెంకటరెడ్డి, డీటీ మౌనిక, రావిరాల నగేష్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నడిగూడెం : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి చైర్మన్ బాణాల కవిత అన్నారు. శనివారం మండలంలోని కాగితరామచంద్రాపురంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు నాగిరెడ్డి లింగారెడ్డి, నీలకంఠం వెంకటేశ్వర్లు, గుండు విజయరామారావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

హుజూర్‌నగర్ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో ప్రజాపాలన వార్డు ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అనంతరం వార్డు సభలను విజయవంతంగా నిర్వహించిన కమిషనర్, అధికారులను 14వ వార్డు కాంగ్రెస్ నాయకులు కొల్లపూడి యోహాన్, నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమాలలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు విశేష స్పందన

మఠంపల్లి : మండలంలో గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి తెలిపారు. శనివారం మఠంపల్లితో పాటు పలు గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను పర్యవేక్షించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రభుదాసు, మాజీ ఉపసర్పంచ్ లూర్థుమారెడ్డి, జయభారత్‌రెడ్డి, కర్నె వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శౌరీ, సైదులు, మహేష్, రవి, లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

10,497 దరఖాస్తుల స్వీకరణ

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో 10,497 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ హేమామాలిని శనివారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

నేరేడుచర్ల : ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా 15వ వార్డులో జరిగిన దరఖాస్తుల స్వీకరణ ముగింపు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సులోచన, నాగయ్య, బాషా, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

పార్టీలకతీతంగా గ్యారంటీలు అందించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులందరికీ అందించాలని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి కోరారు. శనివారం మండలంలోని వేపలసింగారంలో పంచాయతీ కార్యదర్శి పెండెం నాగమణితో కలిసి ఆమె ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాముల హరిలీలబ్రహ్మారెడ్డి, కర్నె రాంమోహన్‌రెడ్డి, రెక్కల శంభిరెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, అన్నెం కొండారెడ్డి, వెంకటాచారి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

మేళ్లచెరువు : ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలు ముగిసినట్లు అధికారులు శనివారం తెలిపారు. గత 7 రోజులుగా నిర్వహించిన గ్రామసభల్లో మండల వ్యాప్తంగా 13,145 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.



నేరేడుచర్లలో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



నడిగూడెం : కాగితరామచంద్రాపురంలో దరఖాస్తులు తీసుకుంటున్న కవిత

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 1,16,101 దరఖాస్తులు

హుజూర్‌నగర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన వార్డు, గ్రామ సభలు ముగిసాయని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి శనివారం తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1,16,101 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో 12,035 దరఖాస్తులు, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 4,690 దరఖాస్తులు, చింతలపాలెం మండలంలో 13,539 దరఖాస్తులు, గరిడేపల్లి మండలంలో 22,330 దరఖాస్తులు, హుజూర్‌నగర్ మండలంలో 10,930 దరఖాస్తులు, మఠంపల్లి మండలంలో 16,043 దరఖాస్తులు, మేళ్లచెరువు మండలంలో 14,942 దరఖాస్తులు, నేరేడుచర్ల మండలంలో 11,227 దరఖాస్తులు, పాలకవీడు మండలంలో 10,365 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వాటిలో ఐదు గ్యారంటీ పథకాలతో పాటు ఇతర అన్ని రకాల దరఖాస్తులు వచ్చినట్లు ఆయన వివరించారు.



హుజూర్‌నగర్ : ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ అన్నెం శిరీష తదితరులు



నేరేడుచర్ల : 15వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

కార్యకర్తల కుటుంబాలకు మంచి జరగాలి

● కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి

కోదాడ : నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబ సభ్యులకు మంచి జరగాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో చింతకుంట్ల రామిరెడ్డి, బండి వీరభద్రరావు, గాలి శ్రీనివాస్‌నాయుడు, బొలిశెట్టి నాగేంద్రబాబు, వట్టికూటి నాగయ్య, జనపనేని కృష్ణ, ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసీతారామాంజనేయస్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మోతె : మండలంలోని తుమ్మలపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో శనివారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, పార్టీ నాయకులు అరుణమ్మ, మేదరమెట్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ నర్సయ్య, కార్యకర్తలు వాసంశెట్టి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ క్రీడాకారుడికి అభినందన

మోతె : మండలంలోని నామవరం గ్రామానికి చెందిన కత్తుల సాల్మన్‌రాజు బాక్సింగ్‌లో స్టేట్ ఫస్ట్, నేషనల్‌లో మూడవ స్థానంలో చాంపియన్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి శనివారం నామవరం గ్రామంలో సాల్మన్‌రాజును అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాల్మన్‌రాజు గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయిలో విజేతగా నిలవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇలాంటి యువ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.



కాంగ్రెస్ పార్టీ రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, నాయకులు



మోతె : నామవరంలో జాతీయ క్రీడాకారుడిని అభినందిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి



టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ ప్రకాష్

● కోదాడ డీఎస్పీ ప్రకాష్

కోదాడఅర్బన్ : విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు టాలెంట్ టెస్ట్‌లు ఉపయోగపడతాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డీఎస్పీ పి.ప్రకాష్ అన్నారు. గత నెల 17న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం కోదాడలోని ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో డీఎస్పీ ప్రకాష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావిభారత పౌరులని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ కెరీర్‌పై దృష్టి సారించాలన్నారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి జయదేవ్ (శ్రీస్కూల్) ద్వితీయ బహుమతి యరగాని పవన్ (తేజ టాలెంట్), తృతీయ బహుమతి పత్తిపాటి కీర్తి (శ్రీవైష్ణవి కాన్సెప్ట్), చతుర్థ బహుమతి కీర్తి భవ్య (శ్రీగ్లోబల్ హైస్కూల్,) పంచమ బహుమతి షేక్ అమీన్ (సైదయ్య కాన్సెప్ట్), కన్సోలేషన్ బహుమతులు సాయివర్షిత (పాలెఅన్నారం), విజయలక్ష్మి (కోమరబండ)కు అందజేసినట్లు విద్యార్థి సంఘం నాయకులు చేపూరి కొండలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, నాయకులు నరేష్, కళాశాల కరస్పాంటెండ్ నాగేశ్వరరావు, వేణుగోపాల్, నాగరాజు, రామారావు, హనుమంతరావు, శ్రీనివాసరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి శంకుస్థాపన



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రిటైర్డు ఉద్యోగులు, నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలోని అయ్యప్ప దేవాలయం సమీపంలో రిటైర్డు ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి గుంట స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నేరేడుచర్లలోనే మొట్టమొదటి రిటైర్డు ఉద్యోగుల భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాంబాబు, కోశాధికారి హమీద్‌ఖాన్, జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, చంద్రశేఖర్, పూర్ణచందర్‌రెడ్డి, పోతుగంటి సత్యనారాయణ, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పులిజాల వెంకటరమణారావు, బుద్దారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన వెంకట్‌రెడ్డి, శేఖర్‌రావు, ధనుంజయనాయుడు, నగేష్, జంగారావు, వెంకట్‌రెడ్డి, రామస్వామి, లక్ష్మారెడ్డి, వీరభద్రరావు, శ్రీరామ్‌రెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సైదిరెడ్డి పరామర్శ



మృతుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొంత నర్సిరెడ్డి, మోత్కూర్ వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, బొంత వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



గరిడేపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన గజగంటి హుస్సేన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. శనివారం మృతుని కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులతో పాటు రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిలకర రామస్వామి, బొజ్జ పవన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్ కుటుంబానికి..

అనంతగిరి : మండలంలోని వాయిలసింగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డుపల్లి యాకోబ్ కుటుంబానికి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు శనివారం రూ.18వేల ఆర్థికసాయం అందజేశారు. ఆపదలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న ట్రాక్టర్ డ్రైవర్ల యూనియన్ సభ్యులకు మృతుని భార్య బొడ్డుపల్లి వసంత ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని వినతి

నేరేడుచర్ల : ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు కోరారు. ఈమేరకు శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కేసులు నమోదు అయిన వారినే కాకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని ఉద్యమకారులుగా గుర్తించాలన్నారు. ఆయన వెంట యరమాద శ్రీను తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

మునగాల : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. గ్యాస్ సిలెండర్‌ను 500 రూపాయలకే అందించడంలో జాప్యం చేయవద్దన్నారు. వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని ఆ వాగ్దానాన్ని కూడా వెంటనే అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫైర్ లెస్ వంటకాల ప్రదర్శన



న్యూవిజన్ పాఠశాలలో ఫైర్ లెస్ వంటకాలు తయారు చేసి చూపుతున్న విద్యార్థులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని న్యూవిజన్ పాఠశాలలో శనివారం ఫైర్ లెస్ వంటకాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులతో వివిధ ఆహార పదార్థాలను నిప్పు లేకుండా స్వయంగా తయారు చేయించారు. నిప్పు లేకుండా వండిన ఆహార పదార్థాల్లో ఉండే పోషకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కార్తీక్‌రాజా మాట్లాడుతూ ఆకలి సమస్య, ఇంధన శక్తిని పొదుపు చేయడం, ప్రపంచ వ్యాప్తంగా ఆహారాన్ని ఎలా వృథా చేస్తున్నారో తెలపడం, జంక్ ఫుడ్‌కి దూరంగా ఉండడం, పోషకాహారం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్మీ ఎస్‌కే ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ వైద్యాధికారి ఎస్‌కే ఆరీఫ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన మందులు అందజేశారు. శీతాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, వైద్య సిబ్బంది నాగరాజు, వరలక్ష్మి, ఉపాధ్యాయులు నర్సకుమారి, సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, రవి, కృష్ణప్రసాద్, కల్పన, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, లాల్‌సహాబ్, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు ఉన్నారు.

డ్రైవర్ల వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి



కోదాడ-హుజూర్‌నగర్ రోడ్డుపై ధర్నా చేస్తున్న డ్రైవర్లు

కోదాడ: రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ల జీవితాలను ప్రభావితం చేసే హిట్ అండ్ రన్ చట్టాలను వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్ వద్ద కోదాడ-హుజూర్‌నగర్ రోడ్డుపై డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. వీరికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదం జరిగితే 10 సంవత్సరాలు జైలుశిక్ష, ఏడు లక్షల రూపాయల జరిమానా విధించే విధంగా దుర్మార్గమైన చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా రవినాయక్, బర్మావత్ రాజునాయక్, బానోతు శివలాల్, భుక్యా శ్రీనునాయక్, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, సైదులు, మురళి,రాహుల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం సంక్రాంతి నుంచి అమలు చేయాలి

మేళ్లచెరువు : మహాలక్ష్మి పథకాన్ని (మహిళలకు నెలకు రూ. 2500) సంక్రాంతి నుంచి అమలు చేయాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలకు రూ. 2500లతో పాటు వృద్ధులకు రూ. 4000 ఫించన్‌ను వెంటనే అందించాలన్నారు. అదేవిధంగా అత్యాచార నిందితులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

రోడ్లకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలి

గరిడేపల్లి : రోడ్లకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలంలోని ప్రధాన రహదారులు, గ్రామాల్లోకి రోడ్ల వెంట చెట్లు పెరిగి, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద చెట్లను తొలగించాలని కోరారు.

సీపీఎం నాయకుడు మృతి

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు జూలూరి గంగాచారి (50) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. ఆయన అకాల మృతి పట్ల సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, నాయకులు బీరవల్లి సీతారాంరెడ్డి, ఎస్‌కె.లతీఫ్‌బాబు, అనంతుల కృష్ణయ్య, మల్లెల వెంకన్న తదితరులు నివాళులర్పించి, సంతాపం వ్యక్తం చేశారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



యాతవాకిళ్లలో అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో అయోధ్య శ్రీసీతారామచంద్రస్వామి అక్షింతలను శనివారం ఘనంగా ఊరేగింపు చేశారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకై తాగునీరు కలుషితం



జెర్రిపోతులగూడెం రోడ్డులో లీకవుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామ శివారులోని జెర్రిపోతులగూడెం రోడ్డులో మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద పైప్‌లైన్ లీకై నీరు వృథాగా పోతోంది. మిషన్ భగీరథ పైపులైన్ లీకైన చోటే మురికి కాలువ ఉండడంతో భగీరథ నీరు కలుషితం అవుతోంది. సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైన్ లీక్‌కు మరమ్మతులు చేపట్టి నీరు వృథాకాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.